GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 255 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 15-03-2025 | పేజీలు : 3

## తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల



**టి మీడియా, మార్చి 14, హైద్రాబాద్ బ్యూరో :**

తెలంగాణలో గ్రూప్ -3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. గతేడాది నవంబర్‌లో జరిగిన ఈ పరీక్షలు రాసిన అభ్యర్థుల మార్కులతో పాటు జనరల్ ర్యాంకుల జాబితాను టీజీపీఎస్సీ ఈరోజు మధ్యాహ్నం ప్రకటించింది. అలాగే, గ్రూప్-3 పరీక్ష తుది కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లతో పాటు ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో https://www.tspsc.gov.in అందుబాటులో ఉంచింది. రాష్ట్రంలో 1,365 గ్రూప్-3 ఉద్యోగాలకు 5,36,400 మంది దరఖాస్తు చేసుకోగా, గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో మూడు పేపర్లుగా జరిగిన ఈ పరీక్షలకు కేవలం 50.24 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్- 1, గ్రూప్ -2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్-3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

# "బ్లడ్" స్కామ్



- గత ప్రభుత్వకాలంలో ప్రారంభం
- నకిలీ వివరాలతో బ్యాంక్‌ల లైసెన్స్‌లు
- రక్తం, కణాలు అవసరం బట్టీ రేట్లు
- సెల్లార్‌లలో నిర్వహణలు
- పట్టింపు లేని డిసిఏ అధికారులు


**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో:**

అర్జెంట్, ప్లీజ్ అత్యవసరం, ఫలానా పేషెంట్‌కు రక్తం కావాలి. సార్ ప్లీజ్.. అంటూ బ్లడ్ బ్యాంక్‌లు వచుట్టూ తిరిగే వారి అవసరం బట్టీ అక్రమదందా సాగుతోంది. రక్తం అమ్మకం,కొనుగోలు చట్ట విరుద్ధం. జనం లో అవగాహన కల్పించాల్సిన,అక్రమాన్ని నియత్రించా ల్సిన డ్రగ్ ఇన్స్ పేక్టర్స్ అటువైపు కన్నెత్తి చూడరు. రాష్ట్ర స్థాయి డ్రగ్ కంట్రోల్ ఆథార్టీ వారు పట్ట నట్లువ్యవహారిస్తున్నారు. డాక్టర్ లు,శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి అన్న నిబంధ న అసలు అమలు కావడం కావట్లేదు. దింతో రక్త పీపాసులు గా మారి కొంతమంది వ్యాపారం చేస్తున్నారు. అందుకు సేవ మాటున సోసైటీలు,ట్రస్టు లు,సంఘాలు రిజిస్ట్రేషన్ చేసి ముంచు తున్నారు. కోట్లు దండు కోవడం కోసం అవసరం అయిన లైసెన్స్ కోసం నకిలీ వివరాలు,ఇంటి నంబర్ లు కూడా దరఖాస్తు లో పొందు పరచరు. ఎటువంటి పరిశీల న లేకుండా అధికారు లు లైసెన్స్ లు మంజురు చేసారు. ఉమ్మడి



చేతికి కనీసం గ్లవుస్ లేకుండ చేస్తున్న రక్త సేకరణ

తెలుగు రాష్ట్రాలలో సాగుతున్న ఈ దందా పై టిమీడియాక్షేత్రస్థాయిపరిశీలనచేసింది. గత వప్రభుత్వ కాలం లో ఆరంభం అయినట్లు తెలిసింది. ఖమ్మం లాంటి చోట 10 ఏళ్ళ నుండి వాహనాలు పార్క్ చేసే సెల్లార్ లొ బ్లడ్ బ్యాంకు నిర్వహించటం వెళ్ళడి అయింది. 5 ఏళు



| Blood Processing Charges as per NACO Guidelines | |
|---|---|
| 1. Whole Blood<br>హోల్ బ్లడ్ | Rs. 1050/- |
| 2. Packed Cells<br>ప్యాక్డ్ సెల్స్ | Rs. 1050/- |
| 3. Saline Washed R.B.C.<br>సెలైన్ వాష్డ్ ఆర్.బి.సి. | Rs. 1050/- |
| 4. F.F.P.<br>ఎఫ్.ఎఫ్.పి. | Rs. 400/- |
| 5. Platelet Concentrate<br>ప్లేట్‌లెట్స్ కాన్సన్‌ట్రేట్ | Rs. 400/- |
| 6. Random Platelet<br>ర్యాండమ్ ప్లేట్‌లెట్స్ | Rs. 400/- |
| 7. Replacement Charges<br>రీప్లేస్‌మెంట్ చార్జీలు | Rs. 750/- |

బ్లడ్ ప్రొసింగ్ ఛార్జీలు

ళ్ళ కాల పరిమితి మాత్రమే ఉండే బ్లడ్ బ్యాంకు లైసెన్స్ ను. తిరిగి కొత్తగా అదే వ్యక్తులుకు మంజూరు చేయటంలొ అధికారులు పై అనుమానంలు ఉన్నాయి. మానవత్వంతో దాతలు ఇచ్చిన రక్తం స్టోరేజ్సెంటర్ కి ముందు వెళ్ళాలి. అందుకు విరుద్ధంగా నేరుగా బ్యాంక్ లకు వేళు తోంది. వివరాలు



2024లో హైదరాబాద్‌లో అధికారులు పట్టుకున్న మానవ ప్లాస్మా

పరిసిలిస్తే..

తెలంగాణ వ్యాపతంగా 269 బ్లడ్ బ్యాంక్‌లు 35 బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌లు ఉన్నాయి. స్టోరేజ్ సెంటర్ల వారి ఆధ్వర్యం లోనే రక్త దాన శిబిరాలు జరిపి అక్కడ నుండి అవసరం

మిగతా 3లో..

# ఆటంకాలొచ్చినా




- వెనకడుగు వేయలేదు
- అన్నీ ఒక్కడినై పోరాటం చేశా
- జయకేతనం సభలో పవన్ కల్యాణ్

**టి మీడియా, మార్చి 14, పిఠాపురం :** ఓడినా అడుగు ముందుకే వేశామని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడలో ఏర్పాటు చేసిన "జయ కేతనం" సభలో పవన్ కల్యాణ్? మాట్లాడారు. తన ప్రయాణంలో ఎన్ని ఆటంకాలు వచ్చినా వెనకడుగు వేయలేదని చెప్పారు. అన్నీ ఒక్కడినై పోరాటం చేశానని, మనం నిలబడి పార్టీని నిలబెట్టామని అన్నారు. మనం ఓడినప్పుడు మీసాలు మెలేశారని, జబ్బలు చరిచారన్న పవన్, తామే నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టామని తెలిపారు. మన కార్యకర్తలను, వీరమహిళలను అనేక బాధలు పెట్టారని, తనను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారని పేర్కొన్నారు. అసెంబ్లీ గేటును తాకనివ్వం అని ఛాలెంజ్ చేశారని, వాళ్ల ఛాలెంజ్‌లు సవాలుగా తీసుకుని పోరాడామని గుర్తు చేశారు. దేశమంతా మనవైపు చూసేలా వందశాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించామని చెప్పారు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యానని వెల్లడించారు. రుద్రవీణ వాయిస్తా, అగ్నిధారలు కురిపిస్తా అనే మాటలు నిజం చేశామని పవన్ కల్యాణ్ అన్నారు. దాష్టీక ప్రభుత్వాన్ని దించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని తెలిపారు. జనసేన జన్మస్థలం తెలంగాణ, కర్మస్థానం ఆంధ్రప్రదేశ్ అని పవన్ పేర్కొన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని పవన్ కల్యాణ్? అన్నారు. కరెంట్‌షాక్ కొట్టి చావుబతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడని చెప్పుకొచ్చారు.

**అవమానాలను ఎదుర్కొన్నాం .**

కష్టమైన ప్రయాణం, అనేక అవమానాలను ఎదుర్కొన్నాం,మన నాయకుడిని ఇబ్బందులు పెట్టిన రోజులను మరిచిపోలేం. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారు. ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారు. జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడింది. కష్టపడి యువతరాన్ని నాయకత్వంగా మార్చాలని చెప్పారు. జనసేనలో 12.32 లక్షల మందిక్రియాశీలసభ్యులున్నారు. ప్రతిపక్షంలో ఒకవిధంగా, అధికారంలో మరో విధంగా లేము. దేశానికి కూడా ఉపయోగపడేలా పవన్ ఎదగాలి. అనేక రాష్ట్రాల నుంచి కూడా సభకు తరలివచ్చారు



**20 ఏళ్ల దాకా కలవరిస్తూ ఉండండి**

పిఠాపురం నియోజకవర్గం లోని చిత్రాడలో జనసేన జయకేతనం సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సభకు హాజరైన మెగా బ్రదర్, జనసేన పార్టీ నేత కొణిదెల నాగబాబు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై సెటైర్లు వేశారు. సినిమాలో కమిడియన్స్‌లా.. ఇక్కడ వైసీపీ వాళ్లు కామెడీ చేస్తున్నారని అన్నారు. ఇటీవలె కాళ్లు మూసుకుంటే 9 నెలల కాలం వెళ్లిపోయిందని, మరికొన్ని రోజులు కళ్లు ముసుకుంటే మిగిలిన టైమ్ అయిపోతుందని వైసీపీ నేత అంటున్నారని, మీరు అలాగే ఇంకో 20, 30 ఏళ్ల నిద్రపోతూ అప్పుడప్పుడు కలవరిస్తూ ఉండండి, మిమ్మల్ని ఎవరూ డిస్టబ్ చేయరంటూ సెటైర్లు పేల్చారు. నాగబాబు మాట్లాడుతున్న సమయంలో సభ దద్దరిల్లిపోయింది. వైసీపీ పార్టీపై విమర్శలు చేస్తుంటే.. అంతా చప్పట్లతో నాగబాబుకు మద్దతు తెలిపారు. ఈ సభ ఈ రోజు 4 గంటలకు ప్రారంభమైంది. 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సభ వద్ద ఏకంగా 1,700 మంది పోలీసులతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే 70 సీసీ కెమెరాలు, 15 డ్రోన్లతో పర్యవేక్షణ 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు సభా ప్రాంగణంలో 15 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

# ఆడవాళ్లలా మగాళ్లు

- హెూలీ సందర్భంగా వింతైన ఆచారం

**టి మీడియా, మార్చి 14, ఆదోని :**



హెూలీ అంటే కాముని దహనం, రంగులు చల్లుకోవడం ఇదే కదా! కానీ అక్కడ మాత్రం ప్రత్యేకం. ఎన్నో ఏళ్లుగా ఓ వింతైన ఆచారం కొనసాగుతోంది. హెూలీ వచ్చిందంటే చాలు జంబలకిడిపంబ తరహాలో పురుషులు ఆడవాళ్లు లాగా రెడీ అయిపోతారు. తమ కోరికలు నెరవేరేందుకు ప్రత్యేక పూజలు చేస్తారు. ఇంతకీ అది ఎక్కడో ఇప్పుడు తెలుసుకుందాం. కర్నూలు జిల్లా ఆదోని మండలం సంతేకుడ్లూర్ గ్రామంలో హెూలీ పండుగ వచ్చిందంటే గ్రామంలో జంబలకిడిపంబ సినిమా తరహాలో వింత ఆచారం కొనసాగుతోంది. తరతరాల నుంచి ఓ సంప్రదాయం నడుస్తోంది. మగాళ్లు హెూలీ రోజున చీరలు కట్టుకుని మహిళ్లలా సింగారించుకుంటారు. రతి మన్మథుడికి పూజలు చేస్తారు. హెూలీ రోజున సంతెకుడ్లూర్ గ్రామంలో మగాళ్లంతా. చీరలు కట్టుకుని, నగలు, పూలు సింగారించుకొని అలంకరణ చేసుకుంటారు. హెూలీ సందర్భంగా తమ గ్రామంలో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ఇలా చేస్తారు. ఇక్కడికి కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా చాలామంది వస్తారు. పురుషులు ఆడవాళ్ల మాదిరిగా వేషధారణ చేసుకుని పూజిస్తే కోరిన కోర్కెలు తీరి ఇంట్లో అందరికీ మంచి జరుగుతుందని వారి నమ్మకం. సంతేకుడ్లూర్ గ్రామంలో హెూలీ పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు వింత సంప్రదాయం ఆచరిస్తారు. అంతే కాకుండా ఇలా పూజించడం వల్ల పంటలు బాగా పండుతాయని, గ్రామానికి కష్టాలు రాకుండా ఉంటాయని, ఇంట్లో ఏ సమస్యలు లేకుండా ఉంటాయని అక్కడి వారి నమ్మకం. ప్రతి ఏటా హెూలీ పండుగకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు ఈ వింత ఆచారాన్ని చూడడానికి భారీ ఎత్తున తరలివస్తారు. ఆంధ్రా, కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడం ఈ వింత ఆచారాన్ని చూసేందుకు, మొక్కులు చెల్లించుకోవడానికి తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారని గ్రామస్తులు తెలిపారు.

## అమరావతిలో నవనగరాలు

- ఏప్రిల్ 15-20 మధ్య శంకుస్థాపన
- మోదీ చేతుల మీదుగా

**టి మీడియా, మార్చి 12, అమరావతి బ్యూరో :**

3లో..

## 2 రకాలుగా రేషన్ కార్డులు

- ట్రై కలర్, గ్రీన్ కలర్
- సూచనప్రాయంగా తెలిపిన మంత్రి ఉత్తమ్

**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో :**



# సామాజిక ఐక్యతకు ప్రతీక హోలీ

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
జిల్లా పోలీసు కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో ఎస్పీ తో పాటు డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి హోలీ సంబురాల్లో మునిగితేలారు. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుపోవడంతో పాటు ఎస్పీని అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు కేరింతతో పండుగ వేళ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ సంబురాలలో జిల్లాలోని పాత్రికేయులు, సాహితి కళావేదిక ప్రతినిధులు పోలీసు కార్యాలయానికి చేరుకోని ఎస్పీ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి రంగులతో సామాజిక ఐక్యతతో ఆనందాన్ని వ్యక్తపరిచే



పండుగగా ఆయన అభివర్ణించారు. ఇలా కలసి మెలసి ఆడటం వల్ల అందరికీ తమ బాల్యం గుర్తు వస్తుందని తన చిన్ననాటి విషయాలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. ఉట్టి కొట్టడం లాంటి ఒక వేడుకను నిర్వహించి అందులో విజేత అయిన వారికి ఐదు వేల రూపాయల నగదు బహుమతి ని ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు. ఇక ఈ హోలీ పండుగ సందర్భంగా వనపర్తి జిల్లాల్లో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం పోలీసుల బాధ్యత. కాబట్టి కొంతమంది పోలీసులు మాత్రమే ఈ హోలీ ఉత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. మిగతా పోలీసులు మొత్తం కూడా హోలీ పండుగ రోజు శాంతి భద్రతలు లోపించకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటులో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, జర్నలిస్టులు, గుంద్రాతి మధు గౌడ్, మాధవరావు, కే, రవిశంకర్, రాజు, ప్రశాంత్, విజయ్, మన్యం, భాస్కర్, రవికాంత్, ఆంజనేయులు, దినేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని పాల్గొన్నారు.

## 40 డిగ్రీలు దాటిన టెంపరేచర్

- ఎల్లో అలెర్ట్ జారీ



**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో:**
రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ఐఎండీ అధికారి ధర్మరాజు తెలిపారు. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు.

ఆ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం : ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలను జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నందున మరో 7 జిల్లాల్లోనూ శనివారం నుంచి ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

**రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు**
రానున్న రోజుల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. రానున్న రోజుల్లో క్రమేపీ ఉష్ణోగ్రత నాలుగు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని వివరించింది. ప్రస్తుతం నమోదవుతున్న గణాంకాలను పరిశీలిస్తే వేసవి కాలం కాస్త ముందుగానే వచ్చినట్లుగా తెలుస్తోందని ధర్మరాజు తెలిపారు. ఇవాళ నాలుగు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసినట్లుగా ఆయన వివరించారు. గత రెండు రోజులుగా ఉత్తర తెలంగాణ భాగంలో క్రమేపీ వేడి వాతావరణం నమోదవుతున్నట్లుగా వాతావరణశాఖ తెలిపింది. ఫిబ్రవరి నెల నుంచి సాధారణం కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీల అధికంగా ఉందని వివరించింది. హైదరాబాద్?తో పాటు నగర పరిసర ప్రాంతాల్లో గణనీయంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 38 నుంచి 39 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వివరించింది.

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మానవత్వం

- క్షతగాత్రులను హాస్పిటల్‌కు

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ నుండి వనపర్తికి వస్తున్న ప్రయాణంలో మూసాపేట మండలం దగ్గర ప్రమాదం జరిగిన సంఘటనను చూసి చలించిపోయిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . వివరాల్లోకి వెళితే శుక్రవారం హైదరాబాదు నుండి వనపర్తికి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వస్తుండగా మూసాపేట దగ్గర కారు బైకును ఢీకొట్టిన ప్రమాదాన్ని చూసి చలించిపోయిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మానవ దృక్పథంతో వెంటనే క్షతగాత్రులను పరిశీలించి తన సొంత చరవాణీతో అంబులెన్స్ కు సమాచారం తెలిపి మహబూబ్ నగర్ హాస్పటల్ కు పంపించడం జరిగింది. క్షతగాత్రులు స్నేహ చికెన్ కంపెనీలో పనిచేసే నాగరాజు , వాసు గా గుర్తించారు. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా పక్కల వారికి ఎలాంటి ప్రమాదం జరిగిన పట్టించుకోకుండా వెళ్తున్న ఈ



రోజుల్లో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మూసాపేట మండలం లోని జాతీయ రహదారిపై ప్రమాదం జరిగిన దగ్గర వెంటనే తన సొంత వాహనాన్ని నిలిపి గాయపడిన వారిని హాస్పిటల్ కు తరలించే విధంగా కృషి చేసిన చిన్నారెడ్డికి రహదారి మీద వెళ్లే వాహనదారులు అక్కడ ఉన్న ప్రజలు చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం , ముగ్గురు మృతి

**టీ మీడియా, మార్చి 14, తాడేపల్లిగూడెం :**
పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతి చెందిన వారు భోగెళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే మృతి చెందగా, వారి కుమారై



నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ప్రమాదంలో గాయపడిన ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. దర్యాప్తు ప్రారంభించారు.



## వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, మార్చి 14, మంథని :**
అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పుప్పాల మహేందర్-కీ.శే. సరోజన కూతురు లక్ష్మీ ప్రసన్న -అనిల్ పటేల్ వివాహ వేడుకల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు అకోజ్ అశోక్, తోట సమ్మయ్య, నాంసాని సదయ్య ,పుప్పాల కమలాకర్ .యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

**టి మీడియా, మార్చి 14, ముదిగొండ**
హోలీ పండుగ వేడుకలను మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. హోలీ పండుగను వాడవాడలా ఉత్సాహంగా, ఆనందంగా చిన్నా, పెద్ద, ఆడ, మగ తేడాలేకుండా ఉల్లాసంగా జరుపుకున్నారు. రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుతూ పండుగ



సంబరాలలో మునిగిపోయారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఒకరికొకరు రంగులు పూసుకుంటూ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. "హోలీ పండుగ అందరి జీవితాల్లో ఆనందం నింపాలని, రంగుల మయం కావాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని పలువురు కోరుకున్నారు. స్నేహపూర్వక వాతావరణాన్ని చాటిచెప్పేలా హోలి పండుగ ఉత్సాహంగా జరిగింది.



## హోలీ పండుగ సంబరాలు

**టి మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా హోలీన సంబరాలు నవభారత్ యూత్ ఆధ్వర్యంలో పార్టీల కతీతంగా గ్రామ ప్రజలు అందరు కలసి ఘనంగా జరుపుకున్నారు.



## సస్పెండ్ చేయడం అనైతిక చర్య

- నిరసనగా ప్రభుత్వ ఒంటికాలు, దిష్టిబొమ్మ దగ్ధం

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
ప్రజాస్వామ్యంలో ప్రజల తరుపున ప్రశ్నిస్తున్న బి.ఆర్.ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ ఒంటికాలు దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి పాలన పక్కదారి పడుతుంది. సమయం ఇవ్వాలని కోరితే సస్పెండ్ చేయడాన్ని నిరసించారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలు రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణ మాఫీ, మహిళకు 2500, నిరుద్యోగ భృతి, కె.సి.ఆర్ కిట్టు,కళ్యాణ లక్ష్మి తోలం బంగారం తదితర అంశాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే తట్టుకోలేక అన్ పార్లమెంటరీ వార్డ్స్ మాట్లాడారని,దళిత స్పీకర్ ని అవమాన పరిచారని ఆరోపిస్తూ అసెంబ్లీ వాయిదా వేసి కుట్ర పూర్తిగా సస్పెండ్ చేయాడాని తీవ్రంగా ఖండించారు.వెంటనే బేషరతుగా సస్పెండ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ,నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, డాక్టర్.డ్యానియల్,స్టార్.రహీమ్,జానంపేట్.శ్రీనివాసులు, జోహేబ్ హుస్సేన్,ఫజల్, ఏ.కె.పాషా, అలీం, ఎం.వెంకటయ్య,మాణికుమార్,లక్ష్మణ్ శివ, భరత్,ఇంతియాజ్,తోట.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల డబ్బాలకు అనుమతి ఇవ్వాలి

- రోడ్డున పడ్డ 60 కుటుంబాలు
- మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు ఉపాధిని ఏర్పరచుకొని జీవిస్తున్న వారికి వారికే అడ్డాలు కేటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. గత 40 సంవత్సరాలుగా పాలిటెక్నిక్ ప్రహరీ



గోడ పక్కన డ్రైనేజీ పై డబ్బాలు వేసుకుని చిన్న చిన్న ఉపాధి ఏర్పరచుకొని జీవిస్తున్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా బలవంతంగా అక్కడినుండి డబ్బాలు తొలగించారు. మున్సిపల్ అధికారులు తొలగించే సమయంలో మూడు నెలలలో మళ్లీ మీ డబ్బాలు మీకే వేయిస్తామని హామీ ఇచ్చారు. కానీ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో నాలుగు సంవత్సరాలు అయినా డబ్బాలు వేయించలేదు. కానీ రోడ్డు వెడల్పులో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన పానగల్ రోడ్డులో , జిల్లా ఆస్పత్రి పక్కన, ఎన్టీఆర్ కళాతోరణం చుట్టూ, రాజీవ్ చౌక్ లో రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించిన డబ్బాలను మున్సిపాలిటీ నుండి డబ్బాలు వేయించి కిరాయిలకు ఇచ్చారు. ఆత్మకూరు పట్టణంలో రోడ్డు వెంట డబ్బాలు వేయించి మున్సిపాలిటీ నుండి కిరాయిలకు ఇచ్చారు. అదే పద్ధతుల్లో పాలిటెక్నిక్ ప్రహరీ గోడ పక్కన డబ్బాలు వేసుకొని జీవిస్తున్న వారికి తిరిగి డబ్బాలు వేయించి ఉపాధిని కల్పిస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుంది. చిరు వ్యాపారులకు జీవనం సాగుతుంది. కావున పాలిటెక్నిక్ గోడను ఆనుకొని ఉన్న డ్రైనేజీ పై డబ్బాలు వేయించి ఇవ్వాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.లేనిచో 60 కుటుంబాలు వీధిన పడి రోడ్డుపై పోరాటాలకు సిద్ధమవుతాం అని హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని చిరు వ్యాపారుల సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే మీటింగ్

- తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్

**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో :**
తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం చేసిందేం లేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డీలిమిటేషన్‌పై మీటింగ్ అంటూ కొత్త సమస్యలను లేవనెత్తుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై చర్చించేందుకు ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన పార్టీల నేతలతో ఓ మీటింగ్ ఏర్పాటు చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానాలు పంపారు.
ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ.. స్టాలిన్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ 4 సంవత్సరాలలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే భారీ అవినీతి, శాంతిభద్రతలలో భారీ వైఫల్యాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపుదలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, ఈ అంశాలను పక్కదారి పట్టించడం తప్పా ఇంకేం చేయడం లేదని అన్నారు. రూ.1,000 కోట్ల విలువైన లంచాలకు సంబంధించిన పత్రాలను వెలికితీసిన తర్వాత తమిళనాడులో మద్యం సరఫరా చేసే కంపెనీలపై జరుగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడుల నుండి దృష్టిని మళ్లించాలని డీఎంకే డీలిమిటేషన్‌పై మీటింగ్ పెడుతోందన్నారు.జాతీయ విద్యా విధానాన్ని మసకబారడానికి డీఎంకే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవలె తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ 2025-26 సందర్భంగా రూపాయి చిహ్నం స్థానంలో తమిళ భాషలో ఆర్ఎస్ అని పెట్టడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమే అన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు

## ఫాం హౌస్‌లో కోడిపందేలు

- విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

**టి మీడియా, మార్చి 14,హైదరాబాద్ :**
ఫాంహౌస్‌లో కోడిపందేల కేసులో పోలీసుల విచారణకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీసులు ఆయన్ను వివిధ అంశాలపై విచారించారు.ఫిబ్రవరి 11న తోల్కట్ట గ్రామ పరిధిలోని శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌పై



ఎస్‌వోటీ, మొయినాబాద్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడి పందేలు ఆడుతున్న వారితో పాటు 64 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఓసారి శ్రీనివాస్‌రెడ్డికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఫాంహౌస్‌ను లీజుకు ఇచ్చానని విచారణలో ఆయన తెలిపారు. లీజుకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులకు అందజేశారు. లీజుకు డాక్యుమెంట్లపై అనుమానాలు రావడంతో తాజాగా మరోసారి నోటీసులు ఇచ్చారు.



## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

**టి మీడియా, మార్చి 14,చాపాడు(మైదుకూరు) :**
కడప జిల్లా మైదుకూరు మండలం కేశలింగాయపల్లె వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పి చలమయ్య, లక్ష్మీదేవి దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మైదుకూరు పట్టణంలో నివాసం ఉంటున్న వీరు పొలం పనులు చూసుకొని మైదుకూరుకు వెళుతుండగా సంఘటన జరిగినది. రెండు లారీల మధ్య ద్విచక్ర వాహనం నలిగి నుజ్జు అయినది. మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనలో మరొకరికి గాయాలు కావడంతో చికిత్స కోసం తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోలీస్ కస్టడీలో యువకుడు మృతి

- కుటుంబ సభ్యులు ఆందోళన

**టి మీడియా, మార్చి 14,నిజామాబాద్:**
జిల్లాలో పోలీస్ కస్టడీలో యువకుడు మృతిచెందిన ఘటన కలకలం రేపింది. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేసిన కేసులో అరెస్ట్ అయిన వ్యక్తి పోలీస్ కస్టడీలోనే మరణించడం వివాదాస్పదంగా మారింది.పెద్దపల్లి జిల్లా సంపత్ అనే వ్యక్తి గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుండి భారీగా డబ్బులు వసూలు చేశాడు. మోసానికి గురైన బాధితులు నిజామాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసి సంపత్‌ను అరెస్ట్ చేశారు.




**కస్టడీలో అనుమానాస్పద మృతి**
అతడిని విచారించేందుకు కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, విచారణలో ముదురుతున్న కొద్దీ సంపత్‌ను చిత్రహింసలు పెట్టారని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. విచారణలో పోలీసులే సంపత్‌ను తీవ్రంగా కొట్టి హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు.
**పోలీసుల వాదన:** అయితే, సంపత్ ఆరోగ్య సమస్యల కారణంగా మృతిచెందాడని పోలీసులు పేర్కొన్నారు. "విచారణ సమయంలో అతనికి ఛాతీలో నొప్పి రావడంతో తక్షణమే ఆసుపత్రికి తరలించాం. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతిచెందాడు" అని పోలీసులు ప్రకటించారు.కుటుంబ సభ్యుల ఆగ్రహం, జాతీయస్థాయిలో దర్యాప్తు డిమాండ్సంపత్ కుటుంబ సభ్యులు, బంధువులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది సహజ మరణం కాదని, పోలీసులు అతనిని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆరోపిస్తున్నారు. ఈ కేసును స్వతంత్ర సంస్థతో విచారణ చేయించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశించగా, మరింత సమాచారం కోసం అధికారిక ప్రకటనల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## దాశరథి శత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశం

**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
సాహితీ కళా వేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి,తెలంగాణ ఉద్యమకారుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవ సన్నాహక సమావేశం శుక్రవారం వనపర్తిలో జరిగింది. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4గంటలకు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి వేడుకలు స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధాన వక్తగా కవి, గాయకుడు,శాసనమండలి సభ్యుడు దేశపతి



శ్రీనివాస్,సహవక్తగా సుప్రసిద్ధ సాహితీవేత్త డా.కోయి కోటేశ్వర రావు ఇతర సాహితీవేత్తలు హాజరవుతారని తెలిపారు.కవిగా, తొలితరం తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడిగా దాశరథి కృష్ణమాచార్య సాహిత్యం, జీవన ప్రస్థానం గురించి నేటితరానికి వివరించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు సాహితీవేత్తలను సన్మానించనున్నట్లు వారు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,పలుస శంకర్ గౌడ్,కందూరు నారాయణ రెడ్డి, నాగవరం బాల్ రాం,డా. కె.వీరయ్య,సత్తార్,చిన్నమ్మ థామస్, బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్,డా.తూర్పింటి నరేష్ కుమార్, నందిమళ్ళ రాములు, గంధం రాజు,ఆవుల రమేష్,శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేయించేందుకు భార్య స్కెచ్



- రూ.10 లక్షల సుపారీ
- భగ్నం చేసిన పోలీసులు

**టీ మీడియా, మార్చి 14, వరంగల్ :**
స్థానిక ప్రజలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట మండలంలోని ఆకులతండాకు చెందిన దారావత్ సుమన్‌కు అదే మండలం మహేశ్వరానికి చెందిన మంజులతో 2018 సంవత్సరంలో వివాహం అయింది. వీరికి ఒక కుమార్తె ఉంది. సుమన్ ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని ఓ బ్యాంకు చార్మినార్ శాఖలో అసిస్టెంట్ మేనేజరుగా జాబ్? చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో వేరు వేరుగా ఉంటు న్నారు. పలు మార్లు పెద్దల సమక్షంలో పంచాయి తీలు జరిగాయి. 2 నెలల క్రితం మంజుల తన సమీప బంధువు మోతీలాల్‌తో కలిసి సుమన్ కాళ్లు, చేతులు విరగ్గొట్టాలని పథకం వేసింది.

**రూ.10 లక్షలకు ఒప్పందం**
రాయపర్తికి చెందిన నరేష్, తొర్రూరుకు చెందిన మల్లేష్, ఆకులతండాకు చెందిన గోపితో కలిసి రూ.2.50 లక్షలకు సుపారీ కుదుర్చుకుంది. ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున డబ్బును సుపారీ గ్యాంగ్‌కు ఇచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలో 2 నెలల క్రితం మరోసారి పెద్దల సమక్షంలో పంచాయితీ జరగ్గా భార్యా భర్తలకు తీవ్ర స్థాయిలో గొడవ జరిగింది. దీంతో ఇక సుమన్‌ను అంతం చేయాలని మంజుల నిర్ణయం తీసుకుంది. అందుకు రూ.10 లక్షలకు సుపారీ గ్యాంగ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది.

**అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు :**
సుపారీ గ్యాంగ్‌కు చెందిన నరేష్ మద్యం మత్తులో ఎక్కువ డబ్బులకు ఆశపడి తరచూ సుమన్‌కు కాల్ చేయసాగాడు. కొంత డబ్బులు ఇస్తే ఓ ముఖ్యమైన విషయం చెబుతాననేవాడు. భయంతో సుమన్ పది రోజుల క్రితం నర్సంపేట పోలీసులకు కంప్లైంట్? చేశాడు. కేసు నమోదు చేసుకొని, కాల్ డేటా ఆధారంగా నరేష్‌ను నర్సంపేటకు తీసుకొని వచ్చి విచారించడంతో హత్య ప్రణాళిక తెలిసింది. భార్య మంజులతో పాటు నరేష్, మోతీలాల్, గోపీ, మల్లేష్?లను అరెస్టు చేశామని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అరుణ్ కుమార్ వివరించారు.

# నటి రన్యా రావుకు షాక్

- బెయిల్ తిరస్కరించిన కోర్ట్



**టీ మీడియా, మార్చి 14బెంగుళూరు :**
దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ పట్టుబడిన కేసులో అరెస్ట్? అయిన కన్నడ నటి రన్యా రావుకు న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఎకనమిక్ అఫెన్సెస్ కోర్ట్? తిరస్కరించింది. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న తరుణ్ బెయిల్ కూడా పిటిషన్ దాఖలు చేయగా, దీనిపై శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కోర్ట్? విచారణ చేయనుంది.

**అలా స్మగ్లింగ్ నేర్చుకున్నా**
నటి రన్యా రావు బంగారం స్మగ్లింగ్ కేసు కర్ణాటకలో సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో ఆమెను కస్టడీలోకి తీసుకున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు పలు కోణాల్లో ప్రశ్నిస్తుండగా, ఆమె కీలక విషయాలను వెల్లడించినట్లు సమాచారం. గుర్తు తెలియని వ్యక్తి నుంచి తనకు కాల్స్ వచ్చాయని, యూట్యూబ్ వీడియోలు చూసి స్మగ్లింగ్ చేయడం నేర్చుకున్నానని రన్యా రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ కేసులో కొందరు వ్యక్తులు సిండికేట్‌లా ఏర్పడి స్మగ్లింగ్ దందాను నడిపిస్తున్నట్లు గుర్తించిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్?ఐ) చేసిన ఫిర్యాదుతో సీబీఐ రంగంలోకి దిగింది.

**రాజకీయ నేతల పాత్ర ఉందా?**
మరోవైపు, ఈ వ్యవహారంలో పలువురు రాజకీయ నేతలు, అధికారుల పాత్ర కూడా ఉండవచ్చని వార్తలు వస్తున్నాయి. అలాగే ఆమె బంగారం తరలించే సమయంలో విమానాశ్రయంలో వీఐపీ ప్రొటోకాల్‌ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. భద్రతా తనిఖీలను తప్పించుకునేందుకు ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రరావు పేరును ఉపయోగించుకున్నారనేది ప్రధానమైన ఆరోపణ. ఈ నేపథ్యంలో ఈ స్మగ్లింగ్ వ్యవహారంలోని అసలు సూత్రధారులు ఎవరు? అనే దిశగా సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. అప్పటి వరకు నిందితుల కాలమ్‌లో అనుమానితులుగా అన్‌నోన్ పబ్లిక్ సర్వెంట్లు, ప్రైవేటు పర్సన్స్ అనే పదాలను సీబీఐ పేర్కొన్నట్లు సమాచారం. దీంతో, ఈ కేసులో అనుమానితులుగా భావించిన ఎవరికైనా సీబీఐ సమన్లు ఇవ్వొచ్చన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పలువురు రాజకీయ నేతలు, అధికారుల గుండెల్లో గుబులు రేగుతున్నట్లు తెలుస్తోంది.



# గంజాయితో ఐస్‌క్రీమ్, చాక్లెట్ బాల్స్

- హెూలీ వేడుకల్లో గుట్టురట్టు

**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో :**
హెూలీ వేడుకల్లో గంజాయితో తయారు చేసిన కుల్ఫీ, ఐస్‌క్రీమ్‌తో పాటు గంజాయి బాల్స్ విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ మహానగరంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు విభిన్న రీతుల్లో హెూలీ సంబరాలు చేసుకుంటారు. లోయర్ ధూల్‌పేట్‌లోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ స్వీటులో, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి వినియోగిస్తూ సంబరాలు చేశారు.గంజాయితో స్వీట్లు, ఐస్‌క్రీమ్ : పక్కా సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. 100 కుల్ఫీలు, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుల్ఫీ, ఐస్‌క్రీమ్ విక్రయించే సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి గంజాయితో వీటిని తయారీ చేసినట్టు గుర్తించారు.కేసు నమోదు చేసిన పోలీసులు : వెంటనే నిందితుడిపై కేసు నమోదు చేశారు. గంజాయి బర్ఫీ, చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.వి. కమలాసన్ రెడ్డి అభినందించారు. నిత్యం కుల్ఫీ ఐస్‌క్రీమ్ అమ్మే సత్యనారాయణ సింగ్ గంజాయితో తయారు చేసిన కుల్ఫీ ఐస్?క్రీమ్, స్వీట్ల అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.

## సరదాగా రంగులు చల్లుతూ హెూలీ

- మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ



**టీ మీడియా, మార్చి 14, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 15 వ వార్డులో హనుమాన్ టెకిడీ. మారెమ్మ కుంటలో చిన్న పిల్లలతో సరదాగా రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు అని చెప్పిన పిల్లలు. వార్డు ప్రజలకు స్థానిక మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ కూడా హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు లక్ష్మీనారాయణ, బండారు లావణ్య, బండారు ప్రియాంక, బండారు భార్గవి , ఎద్దుల సాధన వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హెూళీ సంబరాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**టీ మీడియా, మార్చి 14 ,ఆత్మకూర్ :**
మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో హెూలీ సంబరాల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా వాకిటి శ్రీహరిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి హెూలీ సంబరాల్లో వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల ప్రెసిడెంట్ పరమేష్ ఆత్మకూర్ టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాసులు సీనియర్ నాయకులు తులసిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## 2 రకాలుగా రేషన్ కార్డులు


- ట్రై కలర్, గ్రీన్ కలర్
- సూచనప్రాయంగా తెలిపిన మంత్రి ఉత్తమ్

**టి మీడియా, మార్చి 12, హైద్రాబాద్ బ్యూరో :**
రేషన్ కార్డుల గురించి రోజుకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా రేషన్‌కార్డులు ఇక నుంచి రెండు రకాలుగా ఉంటాయని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి సూచన ప్రాయంగా తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి బీపీఎల్ కార్డులు, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారికి ఏపీఎల్ కార్డులు ఇచ్చే ఆలోచన ఉన్నట్లు పేర్కొన్నారు.ట్రై కలర్‌లో బీపీఎల్ కార్డులు, గ్రీన్ కలర్‌లో ఏపీఎల్ కార్డులను పంపిణీ చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గురువారం అసెంబ్లీలో విలేఖరులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో 2.8 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులుగా ఉన్నారని తెలిపారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇస్తుందని స్పష్టం చేశారు. కార్డుల తయారీ సంస్థ ఎంపిక కోసం టెండర్లు పిలిచామని, ఆ ప్రక్రియ నెలాఖరులోగా అయిపోతుందని మంత్రి వెల్లడించారు.కొత్త రేషన్?కార్డుల జారీ ఏప్రిల్‌లో ఉండొచ్చని, కొత్తవారితో పాటు ఇప్పటికే కార్డులు ఉన్న వారికి స్మార్ట్‌కార్డులు జారీ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. గతంలో పింక్‌కార్డులు ఉన్నవారికి గ్రీన్‌కార్డులు ఇవ్వనున్నామని, తెల్లకార్డు ఉన్నవారికి ట్రైకలర్ కార్డులు వస్తాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చు చేసిందని వాటితో రాష్ట్రానికి నష్టం వాటిల్లిందన్నారు.

**తనకు ఇంకా ఏమీ ఆశలు లేవు**
మూడు బ్యారేజీల వాడకం విషయంలో గత ప్రభుత్వంలా తాము వ్యవహరిస్తే 44 గ్రామాలు, భద్రాచలం పట్టణం కొట్టుకుపోతాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఎల్‌బీసీ సొరంగంలో చివరి 50 మీటర్లు ప్రమాదకరమని, అందుకే అక్కడ రోబోలను వాడుతున్నామన్నారు. దీనికి రాతపూర్వక అనుమతి ఇచ్చామని చెప్పారు. ప్రమాదం జరగకపోతే సొరంగం పనులు రెండేళ్లలో పూర్తి చేసేవాళ్లమని తెలిపారు. తాను ఇప్పటికే ఏడుసార్లు గెలిచానని, మంత్రిగానూ చేశానని మరే ఇతర ఆశలు లేవంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బదులిచ్చారు. ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే రామారావు పటేల్ స్పందిస్తూ మీరు ముఖ్యమంత్రి కావాలిగా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

## అమరావతిలో నవనగరాలు

**ఏప్రిల్ 15-20 మధ్య శంకుస్థాపన -మోదీ చేతుల మీదుగా**



**టి మీడియా, మార్చి 12, అమరావతి బ్యూరో :**
రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్ని మిషన్?మోడ్?లో చేపట్టేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సాంకేతిక అవాంతరాల అనంతరం ఇటీవలే టెండర్లను తెరిచిన ప్రభుత్వం వాటిని దక్కించుకున్న కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేయనుంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ పనులు చేపట్టేందుకు ఆమోదం ఇచ్చిన అనంతరం ఆయా కాంట్రాక్టు ఏజెన్సీలకు లెటర్ ఆఫ్ ఇంటెంట్?లను జారీ చేయనున్నారు.రూ. 37,702 కోట్ల విలువైన టెండర్లను తెరిచిన ప్రభుత్వం ఆయా కాంట్రాక్టు సంస్థలకు ఎల్ఓఐను జారీ చేయనుంది. రాజధాని అమరావతిలో నవనగరాల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రధాని నరేంద్రమోదీ కూడా రాష్ట్రానికి రానున్నారు. ఏప్రిల్ 15 లేదా 20 తేదీన ప్రధాని మోదీ చేతుల మీదుగా నవనగరాల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టే అవకాశముంది. 2024 డిసెంబరు 15వ నుంచి టెండర్ల ప్రక్రియను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం పనుల్ని కూడా ఈ నెల 20 నుంచి ప్రారంభించనుంది.

**9 కాంట్రాక్టు సంస్థలు టెండర్లు**
2019 వరకూ దాదాపు సగానికి పైగా పూర్తైన వివిధ నివాస భవనాలతో పాటు రాజధాని పరిధిలో రహదారులు, డక్టులు, వరదనీటి కాలువలు, సీవరేజీ డ్రెయిన్స్, రహదారికి ఇరువైపులా సైకిలింగ్ ట్రాక్?లు, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, రాజధాని నగరంలో ప్రధాన ట్రంక్ రోడ్లను పూర్తి చేసేలా 9 కాంట్రాక్టు సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయి. కేబినెట్ ఆమోదం అనంతరం ఆయా కాంట్రాక్టు సంస్థలకు వర్క్ ఆర్డర్లు జారీ చేయనున్నారు. రాజధానిలో దాదాపు 85 శాతం పూర్తైన అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాలకు సంబంధించి మిగిలిన 15 శాతం పనులు, గెజిటెడ్ అధికారుల గృహ నిర్మాణాలు, ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్టు హ్యాపీనెస్ట్‌ను కూడా పూర్తి చేసేందుకు నాగార్జునా కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది.9 నెలల్లోగా పూర్తి చేయాలని గడువు: గతంలో ఈ ప్రాజెక్టును చేపట్టిన షాపూర్ జీ పల్లోంజి సంస్థ మాత్రం ఈసారి టెండర్లు వేసేందుకు ముందుకు రాలేదు. నాన్ గెజిటెడ్ అధికారుల గృహ నిర్మాణ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ దక్కించుకుంది. రూ.1872 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విడగొట్టి అప్పగించారు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును హైరిస్కు కేటగిరీ కింద రెండు ప్యాకేజీలుగా విభజించి ఎల్ అండ్ టీ సంస్థ టెండర్లు దక్కించుకుంది. మరోవైపు సీనియర్ ఐఏఎస్ అధికారులకు సంబంధించిన బంగ్లాలను నిర్మించే ప్రాజెక్టును కెఎంవీ సంస్థకు, న్యాయమూర్తులు, మంత్రులకు సంబంధించిన బంగ్లాల నిర్మాణం ప్రాజెక్టును బీఎస్ఆర్ ఇన్ఫ్రా ఎంపికైంది. వీటి నిర్మాణాన్ని 9 నెలల్లోగా పూర్తి చేయాలని సీఆర్డీఏ గడువు విధించింది.

**అమరావతిలో రూ.64, 721 కోట్లు**
వాస్తవానికి రాజధాని ప్రాంతంలో చేపడుతున్న గృహ నిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం గతంతో పోలిస్తే దాదాపు రూ.1132 కోట్ల రూపాయల మేర పెరిగింది. డిసెంబరు 15 తర్వాత మొత్తం 73 పనులకు గానూ రూ.48,012 కోట్లతో సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలియచేసింది. ప్రస్తుతం తెరిచిన టెండర్ల మేరకు పనుల విలువ రూ.37,702 కోట్లుగా తేలింది. ఇందులో సీఆర్డీఏ చేపడుతున్న 22 పనుల విలువ రూ.22,607 కోట్లు, అలాగే అమరావతి డెవలప్?మెంట్ కార్పొరేషన్ ఏడీసీ చేపడుతున్న 37 పనుల విలువ రూ.15,081 కోట్లకు ప్రస్తుతం ఆమోదం ఇచ్చారు. త్వరలోనే రూ.16,871 విలువైన 19 పనులకు కూడా త్వరలోనే ఆమోదం ఇవ్వనున్నారు. మొత్తంగా అమరావతి రాజధాని పరిధిలో తొలిదశలో మౌలికమైన సదుపాయాల కల్పన కోసం రూ.64, 721 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# భారీ భద్రత నడుమ



## హైదరాబాద్‌లో వసంత హేల

- డీజే సాంగ్స్ స్టెప్పులతో హెూరెత్తించారు

**టీ మీడియా, మార్చి 14,హైదరాబాద్ :**
హెూలీ వేడుకలు అంటేనే హైదరాబాద్. సెలబ్రేషన్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. ఈసారి కూడా ఈసారి కూడా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో స్టైల్‌లో సెలెబ్రేట్ చేసుకున్నారు. పాటలకు స్టెప్పులు వేస్తూ సందడి చేశారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా అందరూ ఒక చోట చేరి పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు.ఓ వైపు రంగులు విరజిమ్ముతూ సంగీతానికి అనుగుణంగా చిందులేశారు. యువత నృత్యాలు చేస్తూ%"%. ఆనందపు జల్లులో పరవశించిపోయారు. బేగంపేట కంట్రీక్లబ్, నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా సహా పలు ప్రాంతాల్లో ప్రాంతాల్లో వసంత హేలను ఆస్వాదించారు.నెక్లెస్ రోడ్?లోని పీపుల్స్ ప్లాజాలో యువత సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్న వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. వారి ఉత్సాహానికి సంగీతం ఇంకాస్త జోష్ పెంచింది. హుషారెత్తించే డీజే సాంగ్స్ స్టెప్పులతో హెూరెత్తించారు.బేగంబజార్‌లో యూత్? హెూలీ ఆడి చిందేస్తున్నారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొడుతున్నారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాంగ్స్?.. రెయిన్? డ్యాన్స్?లతో ఉర్రూతలూగిస్తారు. కూకట్‌పల్లిలో మస్త్ గ్రాండ్‌గా హెూలీ పండుగ సెలెబ్రేట్ చేసుకుంటారు. అమ్మాయిలు, అబ్బాయిలు మస్త్ ఎంజాయ్ చేశారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లోనూ హెూలీ సెలబ్రేషన్స్ నెక్స్ట్ లెవల్‌లో జరిగాయి. డీజే సాంగ్స్?కు చిందులు వేస్తూ యూత్ సందడి చేశారు. ఆనందోత్సాహాల మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హెూలీ వేడుకలు జరిగాయి. రంగుల పండుగ హెూలీలో ఓయూ విద్యార్థులు పాల్గొని చిందేశారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే పాటలకు డ్యాన్స్‌లతో హెూరెత్తించారు.హెూలీ సందర్భంగా ఈసారి పోలీస్ సందర్భంగా పోలీసులు కూడా చాలా అలర్ట్ గా ఉన్నారు. అందుకు కారణం రంజాన్ మాసంలో వచ్చే రెండో శుక్రవారం కూడా కావటమే. గతంలో 35 సంవత్సరాల క్రితం ఈ తరహా రోజు వచ్చింది. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రంగా ముస్లింలు ప్రార్థనలు చేస్తుంటారు. అయితే మసీదులపై రంగులు పడితే దాని పవిత్రత దెబ్బతింటుందని పెద్దలు అంటారు. ఇలాంటి సందర్భంలో హెూలీ పండుగ రావటంతో పోలీసులు చాలా అలర్ట్ గా ఉంటున్నారు. ఏ చిన్న ఘటన జరిగినా సరే దాని ప్రభావం హైదరాబాద్ పైనే కాకుండా ఇతర ప్రాంతాలకు విస్తరించి అవకాశం ఉంటుంది కాబట్టి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయం ఘటన జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

# "బ్లడ్" స్కామ్

అయిన రక్తం బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళాలి.అందుకు విరుద్ధం గ బ్యాంక్ వారే ఎవరో ఒకరిని ప్రోత్యహించి శిభిరాలు నడిపి రక్తం మాస్ గ సేకరించి పరిమితికి మించి నిలవలు చేసి ఆపదలో ఉన్న వారికీ అవసరం బట్టీ విక్రయం చేస్తున్నారు. ఎవరి రక్తం ఎవరికి ఇచ్చారు అన్న రికార్డు లు సరిగా లేవు.

**నిబంధనలు ప్రకారం..**
అత్యవసర సమయాల్లో అవసరమైన రక్త గ్రూప్ కోసం ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిన బ్లడ్ బ్యాంకుల వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి తప్పడం లేదు. డొనేట్ చేసిన బ్లడ్ ఎవరికి వాడారు అన్నది డోనర్ కిచెప్పాలి,డాక్టర్ పర్యవేక్షణలో సేకరణ,రక్తం కు పరీక్షలు చేయాలి అన్న నిబంధన ఉందికాని అమలు లేదు.
లైసెన్స్ కోసం నకిలీ ఇంటి నెంబర్ లు,వివరాలు కూడా వాడారు అంటే అక్రమం స్థాయి,అధికారులు తీరు తెలియ చేస్తోంది.

**ఖమ్మంలో..**
ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 13 బ్లడ్ బ్యాంకు లు ఉన్నాయి.వీటి లో 4 ప్రభుత్వ అస్పత్రులవి. ఇవి కాక మరో 4 బ్లడ్ స్టోరేజ్ సెంటర్ లు ఉన్నాయి. ఇవిపూర్తి గ ప్రభుత్వ రంగంకు చెందినవి.అన్ని బ్లడ్ బ్యాంకు లు, స్టోరేజ్ సెంటర్ లు కు అనుమతి,పర్యవేక్షణ డ్రగ్ కంట్రోల్ అండ్ అడ్మినిస్టేషన్ (డ్రగ్ ఇన్స్ పేక్టర్స్)ది. వీరు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.జనం అవసరాలు /డిమాండ్ ని బట్టీ రక్తం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగ ఉంది. అస్పత్రి కాంపౌండర్ గ చేసినవారు అనతి కాలం లో కోట్ల కు ఖమ్మం లాంటి చోట అధిపతి అయ్యారు.అందర్ అస్పత్రి అనుబంధం పేరుతో నగరం లోని శివ బ్లడ్ బ్యాంకు అందర్ గ్రౌండ్ లో నడుస్తున్న అధికారు లు కు పట్టటం లేదు.

**నకిలీ ఇంటి నంబర్‌లు**
సత్తుపల్లిలొ లలిత కుమారి అస్పత్రి రోడ్ లొ ఉన్న లవ్ లివాలంటరి బ్లడ్ బ్యాంక్ లైసెన్స్ లొని ఇంటి నంబర్ కూడా మున్సిపల్ ఆన్లైన్ రికార్డు ల్లోలేదు.

-వైరా రోడ్ లోని నోవా కేర్ బ్లడ్ బ్యాంక్ లైసెన్స్ లొ పొందు పరచిన ఇంటి నెంబర్ అసలు మున్సిపల్ రికార్డు ల్లో లేదు.
-నల్గొండ జిల్లా కేంద్రం లోని రుదిరా వాలంటరీ బ్లడ్ బ్యాంకు మున్సిపల్ రికార్డు ల్లో నివాసం కు పన్ను కడుతున్న ఇంటిలో నడుపుతున్నారు.
-ఖమ్మం జిల్లా సత్తుపల్లి బస్టాండ్ ఎదురుగా ఉన్న సేవ వాలంటరి బ్లడ్ బ్యాంకు ఇంటి నెంబర్ 4-143/2లొ ఉంది.ఈ నిర్మాణం నివాసంగ, ఏడాదికి రు 748 లుగ మున్సిపల్ రికార్డు ల్లో ఉంది.లైసెన్స్ లొ ఉన్న ఈ బ్యాంకు వివరాలు అనుమానం కలిగిస్తున్నాయి.ఇదే ప్రాతం లోని లవ్ లి బ్లడ్ బ్యాంకు లైసెన్స్ లొ ఉన్న ఇంటి నెంబర్ అసలు మున్సిపల్ రికార్డు ల్లో లేదు.
-జగిత్యాల లోని ఇంటి నెంబర్ 2-166/A/1 అనేది నివాసంగ ఏడాదికి రు 669లు పన్నుగా రికార్డులొ ఉన్నది. రంధ్య అనే సొసైటీ కి చెందిన బ్లడ్ బ్యాంకు ఇక్కడ నడుస్తోంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోను నివాసం లొ సొసైటీ కి చెందిన బ్లడ్ బ్యాంకు ఉంది.
-కరీం నగర్ జిల్లా కేంద్రం లోని కరీంనగర్ బ్లడ్ బ్యాంకు ఇంటి నెంబర్ 6-6-618/A ఇంటి నంబర్ లొ ఉన్నట్లు లైసెన్స్ లొ ఉంది.ఈ నెంబర్ ఇల్లు మున్సిపల్ రికార్డు ల్లో లేదు. హైద్రాబాద్ తో పాటు తెలంగాణ మొత్తం గ ఇటువంటి నకిలీ వివరాలు తో లైసెన్స్ పొంది నడుస్తున్న బ్లడ్ బ్యాంకు లు 60 కి పైగా ఉన్నాయి.మద్యం విక్రయ దుకాణాల లైసెన్స్ కోసం లాగ నకిలీ ఇంటి నెంబర్ లు బ్లడ్ బ్యాంక్ లైసెన్స్ ల కోసం సృష్టించారు అన్నది స్పష్టం అవుతోంది.

**సేవ ముసుగులో..**
ఆస్పత్రి అనుబంధం, స్వచ్ఛంద సంస్థ, సంఘం, సొసైటీ పేరుతో లైసెన్స్‌లు పొంది, అనుమతి ఇచ్చిన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. స్వచ్ఛంద వ్యాపారానికి తెరలేపారు. డాక్టర్ పర్యవేక్షణ, పరీక్షలు ఉండవు, అలాగే పట్టించుకోరు. ఇంకా అక్కడ శిక్షణ పొందిన సిబ్బంది కనిపించరు, రశీదు ఇవ్వరు. అవసరాన్ని బట్టి మూడు ప్యాకెట్లు ఇవ్వండి, కావాల్సింది తీసుకోండి, అవసరాన్ని బట్టి రు 5,000 నుంచి రు 15,000 వరకు వసూలు చేస్తున్నారు. నిబంధనల అమలు అసలు ఉండదు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జిల్లా అధికారులు (డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు) అటువైపు చూసిన దాఖలాలు లేవు. బ్లడ్ బ్యాంకుల నిర్వహణకు జాతీయ ప్రత్యేక పాలసీ ఉంది. అదే పాలసీ తెలంగాణలో అమలు చేస్తున్నారు. రక్తాన్ని అమ్మడం, కొనడం నిషేధం. కేవలం దాతల నుంచి సేకరించాలి. సేకరించిన రక్తంపై పరీక్షలు చేయడానికి సేవ రుసుం మాత్రమే తీసుకోవాలి. బ్లడ్ పాలసీ గురించి ప్రజల్లో అవగాహన లోపించడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల గురించి టి మీడియా చేసిన పరిశీలనలో ఈ అంశాలు బయటపడ్డాయి.

**నిబందనలు ప్రకారం...**
-రక్తనిధి, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ స్పెషలిస్ట్ (మెడికల్ ఆఫీసర్, బ్లడ్ బ్యాంక్)గా శిక్షణ, అనుభవం ద్వారా అర్హత కలిగిన లైసెన్స్ పొందిన వైద్యుని ఆదేశాల మేరకు పనిచేయాలి, అతను అన్ని వైద్య, సాంకేతిక పరిపాలనా సేవలకు బాధ్యత వహించాలి.
-అన్ని రక్త బ్యాంకులు వైద్య మరియు పారామెడికల్ సిబ్బందికి సరైన కేడర్‌లను నిర్ధారించే పూర్తి సమయం సమర్థులైన సిబ్బందిని అందించాలి.
లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంక్ ద్వారా మాత్రమే రక్తం సేకరించాలి. దాత నుండి అర్హత కలిగిన వైద్యుడు లేదా ఈ ప్రక్రియలో శిక్షణ పొందిన సహాయకుల పర్యవేక్షణలో రక్తం తీసుకోవాలి. రక్తం సేకరించే సమయంలో ఆవరణలో ఒక వైద్యుడు ఉండాలి. సింగిల్ వెనిపంక్చర్ ద్వారా రక్తాన్ని సేకరించాలి రక్త ప్రవాహం నిరంతరంగా ఉండాలి.రక్తదాత ప్రాంతం శుభ్రంగా, ఆహ్లాదకరంగా, సౌకర్యవంతంగా అనుకూలంగా చేరుకోగలిగేలా ఉండాలి. వివిధ రుతువులలో ఉష్ణోగ్రతలు విస్తృతంగా మారుతూ ఉంటాయి కాబట్టి, దాతకు సౌకర్యంగా ఉండటానికి కాలుష్య అవకాశాలను తగ్గించడానికి ఎయిర్ కండిషన్డ్ గదులు ఉండటం తప్పనిసరి.
రక్తదాత ప్రాంతం శుభ్రంగా, ఆహ్లాదకరంగా, సౌకర్యవంతంగా, అనుకూలంగా చేరుకోగలిగేలా ఉండాలి. వివిధ రుతువులలో ఉష్ణోగ్రతలు విస్తృతంగా మారుతూ ఉంటాయి కాబట్టి, దాతకు సౌకర్యంగా ఉండటానికి మరియు కాలుష్య అవకాశాలను తగ్గించడానికి ఎయిర్ కండిషన్డ్ గదులు ఉండటం తప్పనిసరి.

**బ్లడ్ బ్యాంక్ ఛార్జీలు**
సవరించిన మార్గదర్శకాల ప్రకారం రక్తం లేదా రక్త భాగాలకు ప్రాసెసింగ్ ఫీజులు మాత్రమే వసూలుచేయవచ్చు, అంటే రక్తం లేదా రక్త భాగాలకు రూ. 250 నుండి 1,550 వరకు ఉంటుంది.

**ఛార్జిల మినహాయింపులు**
తలసేమియా, హిమోఫిలియా, సికిల్ సెల్ అనీమియాతర రక్త డైస్క్రేసియా ఉన్న రోగులు, అలాగే క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరమయ్యే హెచ్ ఐ వి/ఎయిడ్స్ రోగులు సాధారణంగా సేవా ఛార్జీల చెల్లింపు నుండి మినహాయించబడతారు.జాతీయ ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్న రోగులకు కూడా మినహాయింపు ఉంటుంది.

## ఉత్సాహంగా హెూలీ సంబరాలు

- రంగునీళ్లలో తడిసిముద్దైన యువత

**టీ మీడియా, మార్చి 14,విజయవాడ:**
రాష్ట్రవ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. చిన్నపెద్దా కేరింతలు కొడుతూ రంగుల్లో మునిగితేలారు.పలుచోట్లకామదహన కార్యక్రమాలు నిర్వహించారు.
-ఎన్టీఆర్ జిల్లా లోని విజయవాడలో పలు చోట్ల హెూలీ సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. పలుచోట్ల సాంప్రదాయ నృత్యాలతో మహిళలు సందడి చేశారు. రంగులు చల్లుకున్నారు. బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు ఇంట్లో హెూలీ మిలన్ నిర్వహించగా కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, ఎంపీ పురందేశ్వరి వేడుకల్లో పాల్గొన్నారు.
-కృష్ణా జిల్లా :పెనమలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో హెూలీ పండుగ ఆయా గ్రామ ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పోరంకలోని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కార్యాలయంలో హెూలీ పండుగను నియోజకవర్గ ప్రజలతో కార్యకర్తలతో ఘనంగా జరిగింది. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలు మధ్య నిర్వహించిన ఈ హెూలీలో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.
-విశాఖ:లోని బహుళ అంతస్థుల నివాస సముదాయాలు, బీచ్‌ల్లో హెూలీ జోష్ కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ స్టెప్పులేశారు. సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలో హెూలీ వేడుకగా సాగింది. వయోభేదం లేకుండా పిన్న పెద్దలు అంతా ఆడి పాడి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రంగులు చల్లుకొని రంగు నీళ్ల జలకాలాడారు.
-అనకాపల్లి:లో హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి అనకాపల్లి వచ్చి స్థిరపడ్డ వ్యాపారులు కుటుంబ సమేతంగా హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా యువకులు నృత్యాలు చేశారు. మహిళలు యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ వేడుకలు ఘనంగా జరిపారు.
-అల్లూరి జిల్లా: తాజంగిలో గిరిజనులు 60 అడుగుల హెూలీ టవర్ దహనం చేశారు. టవర్ పైనున్న జెండా చివరికి ఎటువైపు పడితే అటువైపు పంటలు బాగా పండుతాయనే విశ్వాసంతో గిరిజనుల వేడుకలు నిర్వహించారు. నిత్యం దేశ రక్షణలో నిమగ్నమయ్యే జవాన్లు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో హెూలీ సంబరాల్లో ఆడిపాడారు.
-విజయనగరం :జిల్లాలో యువత, మహిళలు, పిల్లలు, పెద్దలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. విజయనగరంలోని క్లింకరీ మార్కెటింగ్ ఆధ్వర్యంలో హెూలి వేడుకలు ఘనంగా జరిగాయి. పువ్వాడ పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో చిన్నా, పెద్ద ఉత్సహంగా పాల్గొన్నారు. హెూలి ప్రతీక అయిన రంగులు చల్లుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు.
-నెల్లూరు: జిల్లాలో హెూలీ పండుగను వైభవంగా నిర్వహించారు. చిన్నపెద్ద తేడా లేకుండా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని అనేక వ్యాపార కూడళ్లలో ఉదయం నుంచి రంగులు చల్లుకుంటూ ఆటలు ఆడారు. వివిధ రకాల రంగులను చల్లుతూ రోడ్లను రంగులతో ముంచెత్తారు. పాఠశాలలకు సెలవు కావడంతో చిన్నారులు పరుగులు తీస్తూ రంగులు, పూలు చల్లుకున్నారు. చిన్నబజారు, పెద్ద బజారు, రాజస్థానీలు నివసించే ప్రాంతాల్లో హెూలీ సంబరాలు అంభరాన్ని అంటాయి.
కర్నూలు:లో హెూలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. కిసాన్ ఘట్?లో హెూలీ బ్లాస్ట్ పేరుతో యువతి యువకులు రెయిన్ డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు కర్నూలులో నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు.
శ్రీ సత్యసాయి జిల్లా:లోని పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో హెూలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని దేశ విదేశాలకు చెందిన భక్తులు భారీగా తరలి రావడంతో పుట్టపర్తి పురవీధులు కిటకిటలాడాయి. హెూలీ సందర్భంగా సత్యసాయి మహాసమాధిని సర్వాంగ సుందరంగా అలంకరించారు.